మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి



విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

- **డీఈవో రమేశ్‌కుమార్**

అచ్చంపేట రూరల్ , జనవరి 29 : మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. నియోజకవర్గంలోని రంగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను డీఈవో బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా విద్యార్థులచే పరీక్షించారు. భోజనం విద్యార్థులకు మెనూప్రకారం అమలవుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని అన్ని రికార్డులను పరిశీలించారు. ఇందులో మండల విద్యాధికారి జీవన్‌కుమార్, జిల్లా సీఎంవో వెంకటయ్య, సూపరింటెండెంట్ నాగేంద్రం, ఉపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, సీఆర్‌పీ పత్య కార్యాలయయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనర్లను పనిలో పెట్టుకుంటే కేసులు

బాలకార్మికుడితో ఆపరేషన్ స్మైల్ అధికారులు

- **అసిస్టెంట్ లేబర్ అధికారి మహేందర్‌రావు**

కల్వకుర్తి, జనవరి 29 : మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసుల నమోదు చేస్తామని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు హెచ్చరించారు. పట్ట ణంలో వీణా పుట్‌వేర్ పనిచేస్తున్న బాలుడు (15) రవి రెడిమేడ్ బట్టల దుకాణంలో పనిచేస్తున్న మైనర్ బాలిక(17) పనిచేస్తున్న బాలకార్మికులకు బుధవారం లేబర్ అధికారి విముక్తి కలిగించారు. దుకాణ యజమానులపై కేసు నమోదు చేసి జరిమాన విధించారు. ఇద్దరు బాలకార్మికులకు నాగర్‌కర్నూల్ వైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరిచి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అదేవిధంగా దుకాణ యజమానులకు సీఐ నాగార్జున కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ అధికారి మహేందర్‌రావు మాట్లాడుతూ.. 18 ఏండ్ల లోపు బాల బాలికలను పనిలో పెట్టుకుంటే సదరు యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుం టామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య, ఏఎస్సై వెంకటయ్య, మహిళా హెడ్ కానిస్టేబుల్ పద్మావతి, కానిస్టేబుళ్లు రామకృష్ణ, ఝాన్సీ, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

మాట్లాడుతున్న డైరెక్టర్ నర్సింహులు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 29 : జిల్లాకేంద్రంలోని సర్కిల్‌ఆఫీస్‌లో బుధవారం విద్యుత్ కార్యక లాపాల డైరెక్టర్ నర్సింహులు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అందులో భాగంగా వచ్చే వేసవికాలంలో విద్యుత్ సరఫరాలో రైతులకు, ఇతర వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. అధికలోడు ఉన్న సబ్‌స్టేషన్లు వాటి ఫీడర్లు, నియంత్రికలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించి సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్‌పాల్‌రాజు, డివిజనల్ ఇంజినీర్ శ్రీధర్‌శెట్టి, సర్కిల్‌లో ఉన్న ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టెన్నీకాయిట్‌కు గురుకుల బాలికలు

జాతీయస్థాయి టెన్నీకాయిట్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

కల్వకుర్తి, జనవరి 29 : జూనియర్ విభాగంలో జాతీయస్థాయి టెన్నీకాయిట్ పోటీలకు కల్వకుర్తి ఎంజీపీటీడీ బ్యూఆర్ఎస్‌కు (బీసీ బాలికల గురుకుల పాఠశాల) చెందిన ముగ్గురు విద్యార్థినులు జాతీయస్థాయికి ఎంపిక య్యారు. పాఠశాలకు చెందిన జాహ్నవి, మమత, మేఘన ఈనెల 27న కరీంనగర్‌లో జరిగిన 8వ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నైలో జరుగనున్న జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు నటరాజన్, కార్యదర్శి వడ్డెన్న తెలిపారు.

జాతీయస్థాయికి ఎంపికైన బాలికలను బుధవారం కల్వకుర్తి ఎంపీడీతో పాటు ప్రిన్సిపాల్ నాగమణి, పీడీ సింధు తదితరులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన నల్లమల విద్యార్థి

విద్యార్థి గగన్‌చంద్రతో కలిసి ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

బల్మూర్, జనవరి 29 : మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పుదుచ్చేరిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో మూడోబహుమతి పొంది జాతీయస్థాయికి ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు బుధవారం భారీ ఉరేగింపు నిర్వహించారు. అనంతరం విద్యార్థికి స్థానిక బ్యాంక్ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువలతో ఘనంగా సన్మానించారు. కరెంట్ చార్జింగ్‌తో సోలార్‌ప్యానల్ విధానంతో, పెట్రోల్‌తో నడవడం సైకిల్ ప్రత్యేకతపై వివరించారు. త్రీఇన్‌వన్ హైబ్రిడ్ బైసైకిల్‌కు ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో సత్తాచాటాడు. బహుమతి, జాతీయస్థాయికి ఎంపిక కావడం గగన్ చంద్రకు, వాళ్ల తండ్రి భాస్కర్‌కు ఘనంగా పాఠశాల ఆవరణలో సన్మానం చేసి ఊరేగింపులో పటాకులు పేల్చారు. కార్యక్రమంలో హెచ్ఎం నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సీతారాం, రజాక్, శ్రీధర్ రావు, అనురాధ, శ్రీను, రమేశ్, లక్ష్మణ్, సుదర్శన్, మోతిబాయి, గోపాల్, ఎస్సై రమాదేవి తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **KHAJA AZLANUDDIN MOHAMMED** S/o **KHAJA MAZHARUDDIN MOHAMMED**, R/o 11-137, Station Road, Kothakota Village and Mandal, PO: Kothakota, Dist: Wanaparthy, Telangana - 509381, have changed my name from **KHAJA AZLANUDDIN MOHAMMED** to **MOHAMMED AZLAAN** vide affidavit dated 27-01-2025 before Markeddy Rajesh Reddy, Advocate & Notary, Bandlaguda, R.R. District.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వీధికుక్కల సమస్య పరిష్కారానికి కృషి

- **ఎనిమల్ బర్త్‌కేర్ సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 29 : జిల్లా కేంద్రంలో ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్‌ను బుధవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్ ప్రారంభించారు. పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రగతి నిధుల ద్వారా రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రగతి నిధులను ఉపయోగించి వీధికుక్కల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల నుంచి వీధికుక్కలను తీసుకువచ్చి స్టెరిలైజేషన్ నిర్వహించి పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న తర్వాత వాటిని తిరిగి విడిచి పెడతారని తెలిపారు. ఈ కేంద్రం ప్రారంభంతో వీధికుక్కల నియంత్రణ, శునకాల ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దేవసహాయం, జిల్లా పశువైద్య శాఖాధికారి జీవీ రమేశ్, మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైభవంగా ఈదమ్మతల్లి ఆలయ పునర్‌ప్రతిష్ఠాపన

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్ రూరల్, జనవరి 29 : ఈదమ్మతల్లి ఆలయ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి రూ.కోటి సొంత ఖర్చులతో పునః నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం అమ్మవారి విగ్రహాన్ని మాధవస్వామి ఆలయం నుంచి వందలాది మంది మహిళలతో భాజా భజంత్రీలతో పురవీధుల గూండా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం మాజీఎమ్మెల్యే బీరం దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

పశువైద్యశిబిరం విజయవంతం

తిమ్మాజిపేట, జనవరి 29 : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 35 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు,42 పశువులకు సాధారణ చికిత్సలు, 53దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. కార్యక్రమంలో సిబ్బంది తిరుపతయ్య, యాదగిరి, జగ్జీవన్, స్వామి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

లింగాల, జనవరి 29 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలు పేదలకు అందాలి

బల్మూరు, జనవరి 29 : సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలని నాయకులు పంబరాధాకృష్ణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. అచ్చంపేట ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు అధికసంఖ్యలో ఉన్నారని ఆయన సూచించారు. గ్రామాల్లో పేదలను గుర్తించి పార్టీలకతీతంగా నిజమైన పేదలకు పథకాలందించాలని ఆయన అధికారులను, ఎమ్మెల్యేను కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బిజినేపల్లి, జనవరి 29 : వడ్డెమాన్‌లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాకేశ్‌రెడ్డి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. వడ్డెమాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్, కసరిగడ్డ, వడ్డెమాన్ ప్రాంతాల్లో ఉదయం 10నుంచి12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోడేరు, జనవరి 29 : చిన్నారి బాల బాలికలకు పోషకాహారాన్ని అందించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యవంతుగా ఉంటారని పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞాన్ అన్నారు. మండల కేంద్రంలో 3,5 అంగన్‌వాడీలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలను ప్రతినెలా బరువు, కొలతలు తీసుకోవాలని సూచించారు. ఎత్తు బరువుల ఆధారంగా పిల్లల ఎదుగుదలను పరిశీలించుచున్నని సూచించారు. ప్రతినెలా ఎత్తు బరువులతో పాటు పిల్లల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

పకడ్బందీగా నమోదు చేయాలి

కోడేరు, జనవరి 29 : ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తు వివరాలను పకడ్బందీగా ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఓబులేషు సూచించారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాల అమలు కోసం దరఖాస్తులు చేసుకున్న వివరాలను కంప్యూటర్‌లో ఆన్ లైన్ చేస్తున్న విధానాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారుకార్యక్రమంలో ఎంపీడీవో శ్రావణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రవి తేజ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జరగదు

- **మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య**

అచ్చంపేట, జనవరి 29 : మందకృష్ణమాదిగ తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ కాదని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని స్థానిక పీవీరావు భవనంలో నియోజకవర్గంలోని మాలల ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు 500 పేజీలు చదవండని, బీసీ మేధావులు మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టడం తగదని, తీర్పు చదువకుండా డానేమాలలు మొత్తం తినేసిండ్రని చెప్పడానికి ఏ హక్కుఉందని ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ బీజేపీ కార్యకర్తవని, బీజేపీలోని రెడ్లను తీసుకొచ్చి మాలలను ఎన్నిరోజులు తిట్టిపిస్తావన్నారు. మందకృష్ణఎంత మెత్తుకున్నా ఎస్సీ వర్గీకరణ కాదన్నారు. ప్రధానమంత్రి మోదీకి దమ్ము ధైర్యం ఉంటే పార్లమెంట్‌లో బిల్లు పెట్టించాలని డిమాండ్ చేశారు. బీజేపీనేతలకు చావుదప్పు కొట్టాలన్నారు. మాలలు పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణను అడ్డుకోని తీరు తమన్నారు. మందకృష్ణమాదిగ ఇకనైనా తన వైఖరి మార్చుకొని కలిసి ఉందామన్నారు. గద్దర్‌ను అవమానించిన కేంద్రమంత్రి బండి సంజయ్ దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్లు నాయకులు బాలస్వామి, అనిల్, రాజేశ్, జనార్దన్, వెంకటేశ్, శ్రీనివాసులు, స్వామి, జైపాల్ పాల్గొన్నారు.

ఈజీఎస్ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

- **నల్లబ్యాడ్జీలతో నిరసనలు**

చారకొండలో ఎంపీడీవో వినతిపత్రం అందజేస్తున్న ఈజీఎస్ ఉద్యోగులు

చారకొండ, జనవరి 29 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఉద్యోగసంఘం నేతలు మాట్లాడుతూ.. తమకు మూడునెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రతినెలకు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఉన్న కొద్ది చాలిచాలని జీతాలతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నామని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

నిరసన కార్యక్రమంలో ఏపీవో లక్ష్మయ్య, ఉద్యోగులు రవి, అబ్దుల్ ఖాదర్, వెంకటేశ్వర్‌జీ, యాదయ్య, ఎల్లయ్య, అల్లాజీ, రాధమ్మ, ఈదమయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జనవరి 29 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో బుధవారం నిరసన తెలిపారు. గత మూడునెలల నుంచి ఉపాధిహామీ ఉద్యోగులకు వేతనాలు అందడం లేదని వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో రఘు, ఈసీ కృష్ణ, టీఏ వెంకటేశ్, పారిజాత, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో ఎంపీడీవోకు వినతిని ఇస్తున్న దృశ్యం

వెల్దండలో వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకెళ్తాం

వెల్దండ, జనవరి 29 : ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుంటే మెరుపుసమ్మే చేస్తామని ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు హెచ్చరించారు. బుధవారం ఎంపీడీవో సత్యపాల్ రెడ్డికి ఈజీఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. అంతకముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గత 3 నెలలుగా వేతనాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అదేవిధంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్ గౌడ్ టీఏలు లక్ష్మిదేవి, లింగస్వామి, శివతేజ, విజయ్‌కుమార్, రాము ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

విద్యార్థినులతో కలిసిభోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్

కల్వకుర్తి, జనవరి 29 : పట్టణంలోని మైనారిటీ గురుకుల కళాశాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ తనిఖీ చేశారు. వసతులను, వంటగదిని, వంట సామగ్రి, నిత్యావసర సరుకులను పరిశీలించారు. ఆహార నాణ్యతను పరిశీలించేందుకు విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. వసతులను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేయాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థినులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పట్టణాన్ని క్లీన్‌గా ఉంచాలి

మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో మున్సిపల్ శాని టేషన్ సిబ్బందితో పాటు బిల్ కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు.మునిపాలిటీలో ఇంటింటి నుంచి 100 శాతం చెత్తను సేకరించాలని,100 శాతం ఆస్తిసన్ను వసూలు చేయాలని, ఎక్కడ చెత్తలేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సమావేశంలో సిబ్బందికి కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మేనేజర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

- **మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్**



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

బిజినేపల్లి, జనవరి 29 : రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తుందని, ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకావడం లేదని, అర్హులకు అందడంలేదని ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. పథకాల అమలులో ప్రభుత్వం విఫలమవుతుందని, ఇది ప్రశ్నించిన వారిపై కేసులు బనాయిస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం సరికాదన్నారు. రోజుకోమాట, పూటకో రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నాలుగు పథకాలను జనవరి 26న పుర్తిస్థాయి లో అందరికీ అందజేస్తామని చెప్పి కేవలం మండలానికి ఓ గ్రామాన్ని ఎంపికచేసి రైతుభరోసా వేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కేసీఆర్ రైతులకు పెద్దపీట వేసి రైతుబంధు, రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీఉద్యోగులు సమ్మెకు దిగే ఆలోచనలో ఉన్నారని, ప్రభుత్వంలో అన్ని రకాల ఉద్యోగులు నిరాశతో ఉన్నారన్నారు. గతంలో నియోజకవర్గాన్ని మాజీఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన హయాంలో వచ్చిన పనుల నేచేపట్టి ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేప్రారం భోత్సవాలు చేయడం ఏమిటన్నారు. సమావేశంలో మాజీ రైతుసంఘం అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, బాలస్వామి, జగదీశ్వర్‌రెడ్డి, శేఖర్‌రావు, అల్లోజీ, శ్రీను, లింబ్యానాయక్, వంశీ, ఎల్లస్వామి, దేవ్లా, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

ప్రయాణానికి హెల్మెట్ సురక్షితం

హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య

లింగాల,జనవరి 29 : సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెడ్‌నానిస్టేబుల్ వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డుభద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డుభద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉన్నప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. చాలా మంది వాహనచోదకులు హెల్మెట్ ధరించకుండా ప్రమాదాలకు గురై మృత్యువాతపడ్డారన్నారు. రోడ్డు నిబంధనలు పాటించి వారికి శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా సైబర్ నేరాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పొందాలి

అమ్రాబాద్, జనవరి 29 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు(అడ్మిషన్స్) పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం పదర, వంకేశ్వరం, కేజీబీవీ రాయలగండి పాఠశాలలను సందర్శించి పదోతరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి మాట్లాడారు. వచ్చే విద్యాసంవత్సరానికి ఇంటర్‌కోసం మండలకేంద్రంలో జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని కళాశాలలో ఉన్న గ్రూపులు, పుస్తకాలు పంపిణీ గురించి అదేవిధంగా నాణ్యమైన విద్యను అందిస్తామని విద్యార్థులకు ఆయన భరోసాను కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది శివశంకర్, యుగంధర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం అందజేస్తున్న జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్

కల్వకుర్తి, జనవరి 29 : మండలంలోని పంజుగులలో బాధిత కుటుంబానికి బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నగదును పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న వెంకటేశ్ బాధిత కుటుంబానికి బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సాయిబాబు, సత్యం, కృష్ణయ్య, రాజేశ్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

తిమ్మాజిపేట, జనవరి 29 : మండలంలోని మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పది విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. బుధవారం 36మందికి రూ.15వేల విలువైన మెటీరీయల్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీసీఎస్ డైరక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ.. పరీక్షల్లో గ్రేడ్‌లను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు వెంకటాచారి, కృష్ణయ్య పాల్గొన్నారు

కొట్రలో కేంద్ర ఆరోగ్యశాఖ బృందం పర్యటన

వెల్దండ, జనవరి 29 : మండలంలోని కొట్రలో బుధవారం కేంద్రఆరోగ్యశాఖ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కేంద్ర ఆరోగ్యశాఖ బృందం కొట్ర గ్రామంలో పల్లెదవాఖానను సందర్శించారు. పరిసరాలు, మందులు వసతులపై అరా తీశారు. అక్కడ ఉన్న రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డాక్టర్ మంజుభార్గవి, నవీన్‌కుమార్, హెల్త్ సూపర్ వైజర్లు మురళీకృష్ణ, సుమిత, కవితా,ఏఎన్ఎంలు జహంగీర్‌బీ, జానకి, ఎల్లమ్మ, ఫార్మాసిస్ట్ అనిత ఆశవర్కర్లు మంగమ్మ, లక్ష్మీబాయి, రాణిబాయి, పద్మ, శ్రీదేవి, సాయమ్మ ఉన్నారు.

సర్వే నిధులు మంజూరు చేయాలి

పెద్దకొత్తపల్లి, జనవరి 29 : సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఉపాధ